
MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 261 | శుక్రవారం 11 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# మనకు బలమైన ఆర్థికవనరు
# జనాభా పెరుగుదల

## జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
## నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా
## నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
## ప్రపంచ జనాభా దినోత్సవం సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు




**(అంకుశం, అమరావతి, జులై 11):**

దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై శుక్రవారం నిర్వహించినా అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం%-%మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు - మిగతా 2లో



# కాకినాడ వైద్య కళాశాలలో లైంగిక వేధింపులు



## 50 మంది విద్యార్థుల ఫిర్యాదు
## నలుగురి సిబ్బందిపై క్రిమినల్ కేసులు
## మీడియాతో కలెక్టర్, ఎస్పీ
## వేధింపులు దారుణం.. వైసీపీ మహిళా విభాగం వెల్లడి

# మద్యం కేసు.. విచారణకు హాజరైన రజత్ భార్గవ్

**(అంకుశం, అమరావతి, జులై 11):**



మద్యం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ్ సిట్ ఎదుట హాజరయ్యారు. అధికారులు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారిస్తున్నారు. శుక్రవారం 10 గంటలకు రజత్ భార్గవ్ విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. అనారోగ్యం రీత్యా రాలేనని సమాధానం ఇచ్చారు. అయితే తప్పనిసరిగా హాజరుకావాలని సిట్ అధికారులు స్పష్టం చేయడంతో ఆలస్యంగా విచారణకు హాజరయ్యారు. వైకాపా హయాంలో రజత్ భార్గవ్ ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పని చేసిన విషయం తెలిసిందే. దీంతో మద్యం విధానంపై విడుదలైన జీవోలు, లావాదేవీలు తదతర విషయాలపై సిట్ అధికారులు ఆయన్ను విచారించినట్లు సమాచారం.

# ఎస్సీ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(అంకుశం, అమరావతి, జులై 11):**



నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సి నిరుద్యోగ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సీ యువతకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం. మొదటి విడతలో 150 మందికి శిక్షణ ఇచ్చి అనంతరం వారికి జర్మనీలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎస్సిల్లో చదువుకున్న ఏ ఒక్కరూ ఉద్యోగ,ఉపాధి లేమితో ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం.ఎస్సిలను ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా మరింత బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఉత్కంఠ భరితంగా అనంతపురం, కర్నూలు మ్యాచ్



## రెండో రోజు ఆట ముగిసే సమయానికి 35 వికెట్లు
## కామిల్, అంజినేయులు స్పిన్ మాయాజాలం
## విజయానికి చేరువలో నెల్లూరు
## సుబ్రమణ్యం సెంచరీ






**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం జులై 11:**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మల్టీడే క్రికెట్ మ్యాచ్ లో కామిల్ 10 వికెట్లు, అంజినేయులు 10 వికెట్లు అద్భుతమైన స్పిన్ బౌలింగ్ ప్రదర్శన కనబరిచారు. అనంతపురం కర్నూలు మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగుతుంది. ఈ మ్యాచ్ లో బౌలర్లు పై చేయి సాధించారు. అనంతపురం ఆర్డీటీ క్రీడా ప్రాంగణంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్లో ఓవర్ నైట్ స్కోర్ 109/4 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు 49.3 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌట్ కాగా అనంతపురం 89 పరుగుల ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం 204 పరుగులకు ఆలౌట్ కావడంతో 293 పరుగుల లక్ష్యాన్ని కర్నూలు ముందు వుంచింది రెండో రోజు ఆట ముగిసే సమయానికి కర్నూలు 5 వికెట్లు - మిగతా 2లో



# మనకు బలమైన ఆర్థికవనరు జనాభా పెరుగుదల

-మొదటిపేజీ తరువాయి

ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది.




**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు**

పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ. 12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 'గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు. ' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టిడ్కో భవనాలు

**కాకినాడ :** కాంద్రకోట గుర్తుంది కదా... గ్రామంలో అదృశ్య శక్తి తిరుగుతుందంటూ తీవ్ర అలజడి రేగడంతో నెల రోజుల పాటు ఆ గ్రామస్తులు కంటిమీద కునుకులేకుండా ఉన్నారు. అదిగో దెయ్యం అంటే ఇదిగో దెయ్యం అంటూ ఆగ్రామంలో తీవ్ర భయాందోళనల మధ్య ఎవ్వరిని కదిపినా భయపడుతూ దెయ్యం గురించి చెప్పిన వారే కనిపించారు. బోడసకుర్రు టిడ్కో భవనాల సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫ్లాట్లు పొందిన వారిలో చాలా మందికి సొంత ఇళ్లు ఉన్నందున ఇక్కడకు వచ్చి నివాసం ఉండడం లేదని, అయితే వారు అద్దెలకు ఇవ్వడంతో కొంత మంది ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అలాగే ఇక్కడ పలు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కూడా ఇక్కడకు వస్తున్నారని అంటున్నారు.. అయితే దెయ్యం తిరుగుతుందన్న పుకార్లు కొందరు సృష్టించినవా లేక నిజంగా అదృశ్య శక్తి తిరుగుతుందా అన్నది తేలాల్సి ఉంది. అక్కడ లక్షల రూపాయలు ఖర్చుచేసి యజ్ఞాలు చేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వచ్చి ఇవి అపోహ మాత్రమే అంటూ మూఢనమ్మకాలను నమ్మవద్దు అంటూ అవగాహన కల్పించారు.. అక్కడ సద్దుమనిగింది.. ఇప్పుడు అటువంటి పరిస్థితే ఓ గ్రామంలో నెలకొంటోంది. రాత్రి అయితే చాలు బయటకు వచ్చేందుకు చాలా భయపడిపోతున్నారు. బాబోయ్ దెయ్యం తిరుగుతుందంటూ బెంబేలెత్తిపోతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైనతేయకు ఆనుకుని ఉన్న గ్రామమే బోడసకుర్రు.. ఇది 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామం కాగా ఈ గ్రామంలో అమలాపురం పట్టణంలో ఇళ్లు లేని వారి కోసం 2016లో టిడ్కో భవనాలు నిర్మించింది అప్పటి ప్రభుత్వం.. ఈ భవనాలు నిర్మాణాలు పూర్తి అయిన లబ్ధిదారులకు ఇవ్వని క్రమంలో కోవిడ్ సమయంలో ఐసోలేషన్ వార్డులుగా ఈ భవనాలను ఆరోగ్యశాఖ ద్వారా వినియోగించారు. అప్పట్లో కోనసీమవ్యాప్తంగా కోవిడ్ బారిన పడి ఐసోలేషన్‌లో



ఉండాల్సిన వారిని ఇక్కడికే తరలించి వారికి భోజన, వైద్య సదుపాయాలు కల్పించింది అప్పటి ప్రభుత్వం.. ఆ తరువాత వీటిని లబ్ధిదారులకు అందించింది. అప్పటి నుంచి ఈ టిడ్కో భవనాల్లో ఫ్లాట్‌లు దక్కించుకున్న వారు చాలా మంది అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇదో చిన్న గ్రామంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ దాదాపు 1000కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఈ టిడ్కో భవనాల సముదాయంలో దెయ్యం తిరుగుతందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాత్రి అయితే చాలు ఒంటరిగా బయటకు వచ్చేందుకు తీవ్ర భయపడిపోతున్నారట. టిడ్కో భవనాల్లో దెయ్యం తిరుగుతుందన్న ప్రచారాన్ని అందులో నివసిస్తున్న వారే కొందరు కొట్టి పడేస్తున్నారు. తాము ఇక్కడే ఉంటున్నామని, అర్ధరాత్రిళ్లు ఇంటికి ఒంటరిగా వస్తున్న సందార్భలు చాలానే ఉంటాయని, అయితే అవేమీ ఇక్కడ కనిపించలేదన్నారు ఇక్కడే నివాసం ఉంటున్న బీఎస్పీ నాయకుడు వడ్డి వీరాస్వామి.. తాను ఇటీవలే అమావాస్య రోజున ఒంటరిగా ఈ ప్రాంతం అంతా కూడా తిరిగానని, అయితే తనకు దెయ్యం కనపడ్డది లేదన్నారు. దెయ్యం ఉంటే కొంతమందికి కనిపిస్తుందన్న వాదన నిజం అయ్యేలా తనకు కనిపించాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అయితే ఇక్కడే నివసిస్తున్న కొందరు అయితే రాత్రి వేళల్లో దెయ్యం అరుపులు వినిపిస్తున్నాయని, దెయ్యం తిరుగుతున్న ఆనవాళ్లు తమకు కనిపించాయని ధీమాగా చెబుతున్నారు..

## తూర్పు ఫ్యాన్‌లో పదనిసలు

**రాజమండ్రి :** మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమండ్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమండ్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమండ్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమండ్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది.రాజమండ్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే సమయంలో భరత్ కూడా జక్కంపూడి సోదరులపై ప్రత్యారోపణలు చేయడం జరుగుతోంది.

## ఉత్కంఠ భరితంగా అనంతపురం, కర్నూలు మ్యాచ్

-మొదటిపేజీ తరువాయి

నష్టపోయి 132 పరుగులు తీశారు. అనంతపురం విజయానికి 5 వికెట్లు దూరంలో ఉంది.

సుబ్రహ్మణ్యం 160 (216) పరుగులు 2 సిక్సర్లు, 21 ఫోర్లు

అనంతపురం క్రికెట్ గ్రౌండ్ లో ఓవర్ నైట్ స్కోర్ 215/4 ప్రారంభించిన నెల్లూరు 413 పరుగులకు ఆలౌట్ ఆయింది నెల్లూరు బ్యాటర్ సుబ్రహ్మణ్యం 160 సెంచరీతో నెల్లూరు జట్టుకు భారీ స్కోరును అందించాడు. రెండో ఇన్నింగ్స్ లో చిత్తూరు 216 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది.

## కాకినాడ వైద్య కళాశాలలో లైంగిక వేధింపులు

**(అంకుశం, కాకినాడ, జులై 11):** కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల విషయం కలకలంరేపింది. కొందరు సిబ్బంది తమను లైంగికంగా వేధిస్తున్నారని ప్రిన్సిపల్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్పీ బిందూమాధవ్‌తో కలిసి శుక్రవారం కలెక్టర్ షాన్‌మోహన్ మీడియాకు వివరాలు వెల్లడించారు. బాధ్యులను గుర్తించి సస్పెండ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 9న కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడినప్పుడు కల్యాణ్ చక్రవర్తితో పాటు జమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నాం"అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**మూడు ఫిర్యాదులు అందాయి:**

ఈ ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పీఎస్‌లో 2, టూటౌన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

**లైంగిక వేధింపులు దారుణం .. జక్కంపూడి విజయలక్ష్మి ఆగ్రహం**

కాకినాడ జీజీహెచ్‌లో పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులు దారుణమని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వైయస్ఆర్‌సీపీ మహిళా నాయకురాళ్లు జీజీహెచ్ వద్ద ఆందోళన చేపట్టారు. అంబానీ ల్యాబ్,సెంట్రల్ ల్యాబ్ ను జక్కంపూడి విజయలక్ష్మి, నగర వైయస్ఆర్ సిపి అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కుడా మాజీ ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి విజయలక్ష్మి తదితరులు పరిశీలించారు. బయోకెమిస్ట్రీ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీవాణీ తో మాట్లాడి కీచకుల వేధింపులపై సమాచారం సేకరించారు. విద్యార్థినులపై వేధింపులు జరుగుతున్న ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదని ఆర్ఎంసి ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ..చదువు కోసం వచ్చిన పారా మెడికల్ విద్యార్థినులు పలువురిపై అదే విభాగంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. నెల రోజులుగా సుమారు 50 మంది విద్యార్థినులపై ఈ దాష్టీకానికి పాల్పడటం అమానుషమన్నారు. బయటపెడితే చంపేస్తామని, పరీక్షల్లో ఫెయిల్ చేస్తామని బెదిరించడం హేయమన్నారు. కీచకుడికి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అనంత నగరాన్ని సుందరంగా తయారు చేస్తాం



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 11:** అనంతపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నగరాన్ని సుందరంగా తయారు చేస్తామని అభివృద్ధి చేసి చూపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ అన్నారువైసిపి నాయకుల్లా తాను మాటలు మనిషిని కాదని, పని చేసి చూపిస్తున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందుకు ఏడాది పాలనే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్ లో పర్యటించారు. వినాయక దేవాలయం వద్ద నుంచి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మీనారాయణలతో కలిసి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల మీద మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాలనీలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారన్నారు. అమరావతితో మూడుముక్కలాట ఆడి, రాజధాని ఏది అని చెప్పుకోలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. పోలవరాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని..ఇప్పుడు అంచనాలు రెట్టింపు అయ్యాయన్నారు. వీటన్నింటినీ ఏడాది కాలంలోనే గాడిలో పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. గతంలో రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను కూడా పెండింగ్ పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ చెల్లింపులు చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు కేటాయించి మళ్లీ పూర్వ వైభవం తెచ్చారన్నారు. ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు తీసుకువచ్చారన్నారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్లను నిర్మించామన్నారు. వైసిపి నాయకులులా మాటలు చెబుతూ కాలం గడిపే నాయకుల మేం కాదన్నారు. మాట ఇచ్చామంటే అది చేసి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కృష్ణం రఘు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, మారుతి ప్రసాద్, జనార్ధన్, రమాదేవి, తాటి మధు, శ్రీకాంత్, లక్ష్మి నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో మరింత అభివృద్ధి : పరిటాల శ్రీరామ్

## సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
## అమరావతి, పోలవరం ప్రాజెక్టులు సీఎం పూర్తి చేస్తారన్న శ్రీరామ్





**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 11:** రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతున్నదనికూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 19వ డివిజన్ ఇందిరా నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. చాలా చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోవడంపై శ్రీరామ్ స్పందించారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి.. పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొలి ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే సమస్యలను తెలుసుకునేందుకు తమకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 2029లోపు అమరావతి పూర్తవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.. ఆ ప్రాజెక్టు మరో రెండేళ్లలో పూర్తి చేస్తారన్నారు. నాలుగేళ్లలో ప్రజలు మరింత అభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు....

## భద్రాచలం సీతారాముల సన్నిధిలో బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూలై 11 అంకుశం న్యూస్:** భద్రాచలంలో సీతా సమేతంగా కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానంలో ప్రతి శుక్రవారం ఆ సీతారాముల కు బంగారు తొడుగు ఆభరణాలను అలంకరిస్తారు. శుక్రవారం సీతారాముల దర్శనం సకల సంపదలకు, ఆయురారోగ్యాలకు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని, అఖండ కోటి బ్రహ్మాండ నాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. యడవల్లి వెంకట్ రెడ్డి, పత్తిపాటి నాగయ్య సీతారాముల వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## ఆంధ్రాషిరిడీసాయి మందిరంలో సన్నాయి మేళం విద్వాంసుడుని సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

### సన్నాయి మేళం విద్వాంసుడు ఎమ్.సత్తిరాజు అరుదైన గౌరవంతో సత్కారం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 11:** ఆంధ్రాషిరిడీసాయి గా పేరు గాంచిన బలభద్రపురంలో సాయి బాబా వారి ఆలయ ప్రతిష్ఠ చేసినప్పుడు నుండి గత 25 సంవత్సరాలుగా పసలపూడి గ్రామానికి చెందిన ఎమ్.సత్తిరాజు ఆలయంలో సన్నాయి మేళం అందిస్తున్న సందర్భంగా ఆలయ కమిటీ వారి సౌజన్యంతో బంగారపు ఉంగరం ఎమ్.సత్తిరాజుకి బహుకరించి, వారిని సత్కరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాదయాత్ర లో కూటమి నేతలకు గజమాల స్వాగతం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 11:** ధర్మవరం పట్టణం లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి మూడు రోజుల పాటు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్ర లో ధర్మవరం కూటమి నేతలు ముగ్గురూ పాల్గొన్నారు.కాగా మొదటి రోజు పాదయాత్ర లో మంత్రి సత్య కుమార్,ధర్మవరం ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం పాదయాత్ర లో పరిటాల శ్రీరామ్, చిలకం మధు సూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ముని్సపల్ విభాగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చందమూరి నారాయణరెడ్డి ఎంపిక.



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 11:** వైయస్సార్సీపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ మున్సిపల్ విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన వైఎస్సార్సీపి పార్టీ నాయకుడు, కౌన్సిలర్ వైస్ చైర్మన్ అయిన చందమూరి నారాయణరెడ్డి ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. అనంతరం వైయస్సార్సీపీ పార్టీ శ్రేణులు చందమూరి నారాయణరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా అధికారులు ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి

### – వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 11 : –** అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాలలోలిపేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంపై సీపీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,316 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వారి భవితకు భరోసా కల్పించేందుకు దాతలను (మార్గదర్శకులను) గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 20 మంది మార్గదర్శకులు లాగిన్ అయి రిజిస్ట్రేషన్ అయ్యారని, వారు 813 మందిని దత్తత తీసుకున్నారన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అర్హత కలిగిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకోసం మార్గదర్శకులను గుర్తించాలన్నారు. మార్గదర్శకుల గుర్తింపు కోసం పరిశ్రమల శాఖ, డీఈవో, ఎస్ఎస్ఏ ఏపీసి, డిపిఓ, డిఎంహెచ్వో, డ్రగ్స్ ఎడి, డిటిసి, డిసిఓ, తదితర అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్నవారు, ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఈలు, డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్ షాప్ వారు, ఫర్టిలైజర్స్ షాప్స్, వెహికల్ డీలర్స్, తదితర అన్ని రకాల సంస్థలు, అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని, వారికి మార్గదర్శకులకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సోమ, మంగళవారంలోపు ఆయా శాఖల పరిధిలో స్టాక్ హోల్డర్లతో సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు, గ్రామస్థాయి అధికారులకు మార్గదర్శకుల ఎంపికకు సంబంధించి శనివారం శిక్షణ ఇవ్వాలని సూచించారు.

– జిల్లా అధికారులందరూ ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం కింద ఆగస్టు 15 నాటికి చేరుకోవాల్సిన గమ్యాన్ని చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఈ కార్యక్రమంపై గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని, ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఎంపిక చేసిన బంగారు కుటుంబాల వద్దకు వెళ్లి చదువు, ఇల్లు, ఇతర ఏ రకమైన సాయం కావాలి, తదితర వివరాలపై సర్వే చేపట్టాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

– ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ అశోక్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జడ్ఎం శ్రీనివాస్ యాదవ్, డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిటిసి వీర్రాజు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్రవాడ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి,టిడిపి ఇన్చార్జి మనోజ్





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 11:** అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, ఇంటింటికి వెళ్ళి ఈ ఏడాది కాలంలో చేసిన గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దాదాపుగా 8 కోట్ల 34 లక్షల రూపాయలు, రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు, ఈ 11 సంవత్సరాలకాలంలో ప్రధాని మోదీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కర పత్రాలను అందించి, వివరిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహేంద్రవాడ గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన మొత్తం. 8 కోట్ల 34 లక్షల రూపాయలు అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రూ. 160.3 కోట్ల రూపాయలు,రైల్వే శాఖ నుండి 292.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగిందని అభివృద్ధి కార్యక్రమాలు వివరాల్లోకి వెళితే మొత్తంగా 452.4 కోట్ల రూపాయలు,సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ది మొత్తం రూ. 314.02 కోట్లు జరిగినట్టు ఇంటి ఇంటికి వెళ్ళి వివరించిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల, మహేంద్రవాడ గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం జులై 11:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు కళ్యాణదుర్గం రూరల్ మండలం యర్రంపల్లి గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గరుడాపురం గ్రామ చెరువు కట్టపై ఉన్న మహర్షి వాల్మీకి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్,



కనకదాసు విగ్రహాలకు పూలమాల వేసి ముందుకు సాగారు.. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేయిస్తామని, గ్రామంలో విద్యుత్ స్థంబాలు కూడా వారంలో ఇచ్చి



ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని, కాలనీలో సీసీ రోడ్లు లేని చోట త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజిలు వేయించి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు..

# చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలి

## అనంత నగర అవినీతిపై పోరాడుదాం
## వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపు

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 11:** ఒక ఏడాది చంద్రబాబు నాయుడు చేసిన మోసాలపై ప్రజలకు వివరించాల్సిన అవసరం వచ్చిందని వైయస్ జగన్ ఆదేశాలు ప్రకారం ఈ నెల 20 నుంచి ప్రజల వద్దకు వెళ్లి అనంత అవినీతి అధికార పార్టీ మోసాలపై ప్రజలను చైతన్యవంతులు చేయాలని అనంతపురం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురంలోని ఆపిల్ గార్డెన్స్‌లో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం.. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డిలిరీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి, నరేష్‌రెడ్డి, ఇతర నేతలు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మహాలక్ష్మి శ్రీనివాస్ కోవటం విజయభాస్కర్ రెడ్డి వసీం రాగే పరశురాం రిజ్వాన్ శేఖర్ బాబు శ్రీనివాసులు పార్టీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో చంద్రబాబు అవకాశవాది. ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తున్నారు. 2014 నుంచి 2019 వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. మహిళలు, రైతులకు రుణమాఫీలు చేయలేదు. అన్నారు

జగన్ సీఎం అయ్యాక నవరత్నాలు పథకాలు తీసుకొచ్చి అమలు చేశారు. అమ్మ ఒడి, రైతు భరోసా పథకాలు దిగ్విజయంగా అమలు చేశారు. వసతిదీవెన, విద్యాదీవెన అందించాం. జగన్ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువ పథకాలు అందిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పారు. ఏడాది గడిచినా ఇచ్చిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు. అని అనంత వెంకట్రామిరెడ్డి నిలదీశారు.



సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఏడాదికి ప్రజలకు రూ.81 వేల కోట్లు అందించాలి. కానీ ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోయింద. వైఎస్ఆర్‌సీపీకి గత ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా 40 శాతం మంది ఓట్లు వేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పని చేస్తాం.

మనం ఓడిపోయినా భయపడలేదు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని తీసుకొచ్చి అక్రమ కేసులు పెట్టినా.. అరెస్టులు చేసినా ఎవరూ భయపడడం లేదు. అని వెంకట్రామిరెడ్డి అన్నారు. పార్టీలో గతంలో జరిగిన పొరపాట్లు భవిష్యత్‌లో జరగవు. మనకు ద్రోహం చేసిన వారిపై కన్నుపెడుతూనే రానున్న కాలంలో కార్యకర్తలకు న్యాయం చేస్తాం. అని జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. అందరూ ఐకమత్యంతో 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'ను ప్రజల్లోకి తీసుకెళ్దాం. అని వెంకట్రాం రెడ్డి అన్నారు. అనంతపురం నియోజకవర్గంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.1000 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశాం.కేంద్ర సహకారం, వైఎస్ జగన్ చొరవతో అనంతపురంలో రహదారులు విస్తరించాం. గుత్తి రోడ్డు పూర్తి చేశాం. పంగల్ రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ నాలుగు లైన్ల రహదారి నిర్మించాం. కేవలం 18 నెలల్లోనే టవర్‌క్లాక్ బ్రిడ్జిని పూర్తి చేశాం.అని వెంకట్రాం రెడ్డి గుర్తు



చేశారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. ఏడాదిలో రూ.100 కోట్లు ఖర్చు చేశామంటున్నారు. ఎక్కడ పెట్టారు? 2024 జూన్ 12వ తేదీన కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఈ ఏడాది కాలంలో ఒక్క పనికైనా అనుమతులు తీసుకొచ్చారా?లిఅని వెంకట్రాం రెడ్డి నిలదీశారు . అనంతపురం నియోజకవర్గంలో ఉపాధి హామీ కింద కేవలం రూ.6 కోట్లతో పనులు చేశారంతే... నియోజకవర్గానికి ఒక్క రూపాయి తేలేదు.రుద్రంపేట రోడ్డు తెచ్చింది మనమే.. అక్కడ బ్రిడ్జిని పూర్తి చేసింది మనమే. కూటమి వచ్చాక 20 శాతం పనులు చేసి వారి లెక్కలోకి వేసుకుంటున్నారు.లివైసీపీ హయాంలోనే నారాయణపురంలో బ్రిడ్జిని మంజూరు చేసి పనులు ప్రారంభించాం. ఈ ప్రభుత్వంలో మిగిలిన పని చేస్తూ అది కూడా వాళ్ల ఖాతాలో వేసుకుంటున్నారు. అని వెంకట్రాంరెడ్డి అన్నారు ఈనెల 20వ తేదీ నుంచి ప్రతి డివిజన్‌లో 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' ప్రారంభిస్తున్నాం. కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. అని వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం - మంత్రి సత్య కుమార్ యాదవ్.

- ప్రజల దగ్గరికి సేవలు తీసుకురావడమే నిజమైన పరిపాలన.
- యువత, మహిళల ఆరోగ్య సాధికారతే శాశ్వత అభివృద్ధికి బలం.
- కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో ఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులు.
- మంత్రి సత్య కుమార్ యాదవ్.

**అంకుశం న్యూస్ ధర్మవరం, జూలై 11:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలోని శివనగర్లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (%ఖూ౧ఇ%) సందర్శించి, ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, రోగులతో నేరుగా సంభాషించి, కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కేంద్ర పనితీరును పరిశీలించి, వారి సేవాపరమైన అంకితభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ, సంతానోత్పత్తి మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపుదల అవసరమని పేర్కొన్నారు. యువతకు సరైన సమాచారం, ఆరోగ్య సంరక్షణ సదుపాయాల అందుబాటుతో వారి భవిష్యత్తు మెరుగవుతుందని నొక్కిచెప్పారు. ఈ సంవత్సరం జనాభా దినోత్సవం %ఖచీ% ఇతివృత్తం ప్రకారం: న్యాయమైన మరియు ఆశాజనకమైన ప్రపంచంలో యువత కోరుకునే కుటుంబాలను సృష్టించేందుకు వారికి శక్తి కల్పించడం అనే సందేశాన్ని ప్రతిపాదించినట్లు వివరించారు. జనాభా గణాంకాల కంటే మానవ అస్తిత్వం, శ్రేయస్సు ముఖ్యమనిబీ ప్రతి యువత, మహిళ ఆరోగ్యంగా, అవకాశాలతో సుసంపన్నులై ఉండేలా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 దిశగా మేము నడుస్తున్నాం, ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజలకు సాధికారత కలిగించే వేదికగా మారాలని, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని





మంత్రి గారు స్పష్టం చేశారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, అందుకోసం సిబ్బంది అంతా నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. జనాభా దినోత్సవం %-% ప్రజల శ్రేయస్సుకు అంకితమైన రోజు ఈ దినోత్సవం కేవలం గణాంకాల పరిమితి కాదు, ప్రజల శ్రేయస్సు, వారి హక్కులు, ఎంపికలు, ఆరోగ్యంపై దృష్టి కేంద్రీకరించాల్సిన ప్రత్యేక రోజు అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ చెన్న రెడ్డి, మెడికల్ ఆఫీసర్ సౌమ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భారంగా మారుతున్న కరెంట్ బిల్లులు

## నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి తేడా చూడండి మాజీ ఎమ్మెల్యే సత్తి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 11:** కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన కరెంట్ బారం ఎన్నికల ముందు "స్మార్ట్ మీటర్లు పగలకొట్టండి" అన్న వాళ్లు... అధికారంలోకి వచ్చాక ప్రజల నెత్తిన బిల్లుల రూపంలో విరుచుకుపడుతున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా - కరెంట్ బిల్లుల భారంతో తల్లడిల్లుతున్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం ద్వారా ప్రజలకు నిజమైన మద్దతు చూపారు. అయితే అప్పుడు చంద్రబాబు నాయుడు రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తే అవి బట్టలు ఆరేసుకోవటానికి తప్ప ఎందుకూ ఉపయోగపడటం లేదని పరిస్థితిని చూస్తే నిజమైన ప్రజా నాయకుడు ఎవరో స్పష్టంగా తెలుస్తోందని రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారు. ఆయన చెప్పినట్లే ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్యుత్ పంపిణీ చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రజలపై కరెంట్ బిల్లుల భారం పెడుతూ, అనేక కొత్త చార్జీలను ట్రూ-అప్ ఛార్జీలు అమలు చేస్తున్నారని గతంలో రూ. 400 - 500 వచ్చిన కరెంట్ బిల్లులు ఇప్పుడు కనీసం రూ. 1000 కు చేరుకున్నాయి. ఇది పేద ప్రజల ఆర్థిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఇంకా దీనితో పాటు, ఇప్పుడు ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను అమలు చేయడం ప్రారంభించింది. మొదటి దశలో ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాల్లో అమలు చేస్తూ, తర్వాత ఇంటి వినియోగదారులపై కూడా అమలు చేయనున్నారు. స్మార్ట్ మీటర్ వల్ల ఇక నుంచి ప్రీపెయిడ్ విధానం అనుసరించాల్సి వస్తుంది. అంటే, సెల్ ఫోన్‌లలో రీచార్జ్ చేసుకున్నట్టే ముందుగానే కరెంట్ చార్జీని చెల్లించకపోతే విద్యుత్ కట్ అవుతుంది. ఇప్పటి వరకు బిల్లు వచ్చిన తర్వాత 10 - 15 రోజుల గడువు ఉండేదని, ఇప్పుడు ఆ అవకాశం ఉండదని మరోవైపు, పీక్ అవర్స్ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి 10 గంటల వరకు ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారని. అంటే ప్రజలు ఎక్కువగా వినియోగించే సమయాల్లో ఎక్కువ బిల్లు వసూలు చేస్తారు. ఇది ప్రజలపై మారో భారమని. ఇక స్మార్ట్ మీటర్ ఖర్చు విషయానికి వస్తే, వాణిజ్య సముదాయాలకు రూ. 16,000 - 17,000 వరకు, ఇంటి వినియోగదారులకు సుమారు రూ. 7,000 వరకు ఖర్చు అవుతుంది. ఈ ఖర్చును కూడా ప్రజలే భరించాలి.ఈ మొత్తం మూడేళ్ళలో విడతలవారీగా బిల్లుల్లో చెల్లించాల్సి



వస్తుంది. ఇప్పటికే సరిగ్గా పనిచేస్తున్న మీటర్లను మార్చాలని ఎందుకు చూస్తుందో ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు.

ఇదే స్మార్ట్ మీటర్ల అమలుకు మొన్న ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలి. అప్పుడు ఎవరైనా స్మార్ట్ మీటర్ అమలు చేస్తే పగలకొట్టండి అని ప్రజలను రెచ్చగొట్టిన వాళ్ళే, ఈ రోజు ప్రజల మీద ఈ భారం మోపుతున్నారు. ఈ విధంగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రజలపై భారం మోపుతూ కరెంట్ రంగాన్ని పూర్తిగా వాణిజ్య రంగంగా మార్చడమే కూటమి ప్రభుత్వ విధానం అంటూ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి ధ్యజమెత్తారు.

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముష్టురు నరసింహారెడ్డి కి ఘనంగా నివాళులు!



### అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 11:** ధర్మవరం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ముష్టురు నరసింహ రెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు ఘనంగా నివాళులు అర్పించారు. గతంలో ఆయన ఎన్నో సేవలు అందించారని గ్రామీణ ప్రగతి కోసం ఎంతో కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన సతీమణి శ్రీ మతి నారాయణమ్మ, ఆధ్వర్యంలో గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు.ఇంకా ఈ కార్యక్రమం లో కుమారుడు ఓబిరెడ్డి, నరసింహారెడ్డి,ఎమ్. నరసింహ రెడ్డి, శ్రీ మతి సావిత్రి, రేణుక, లక్ష్మి ప్రసన్న, అనిఖేత రెడ్డి, సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం - డియంహెచ్ఓ డా.ఈబీ.దేవి



**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 11 :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబీ.దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం అవసరమని, దీన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు, తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని, తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

- అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని, దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం అందరం పాటించాలని, తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం, ఆస్పత్రి ప్రసవాలు, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలన్నారు. ఈ జిల్లాలో ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5,000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5,000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8,000 రూపాయలు, ఏయన్ఎంలకు, యంఎల్హెచ్పిలకు, ఆశాలకు, ఆర్యంఎన్సిఎస్ కౌన్సిలర్స్ లకు ఒకొక్కరికి 2,500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మహ్మద్ రఫీ, ఎచ్ఈఈఓ నాగరాజు, డెమో త్యాగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, పియంఓ నాగన్న, సునీల్, లక్ష్మీనరసమ్మ, వేణు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో భద్రతా ప్రణాళికలపై ఎల్ & టీ సంస్థ ప్రతినిధులతో టీటీడీ ఈవో సమావేశం



**అంకుశం న్యూస్ తిరుమల జూలై 11:** భక్తుల సౌకర్యార్థం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతా ప్రణాళికలపై ఎల్ & టీ సంస్థ ప్రతినిధులతో టీటీడీ ఈవో జే.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు టీటీడీ భద్రతా వ్యవస్థను మరింత ఆధునీకరించడంలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక భద్రతా సదుపాయాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇందులో భాగంగా అలిపిరి తనిఖీ కేంద్రం ఆధునీకరణ, అధిక సామర్థ్యం కలిగిన స్కానర్లు, త్వరితగతిన తనిఖీలు పూర్తయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పార్కింగ్ మేనేజ్మెంట్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటిగ్రాటెడ్ సర్వేలన్స్ సిస్టం, కామన్ అలారం మానేజ్మెంట్ సిస్టం, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ వ్యవస్థ, నో హెల్మెట్ డిటెక్షన్, ఆటోమెటిక్ ట్రాఫిక్ కంట్రోల్ & క్లారిఫికేషన్, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ వంటి అంశాలను ఈవోకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మాట్లాడుతూ తిరుమలలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. అదే విధంగా దీర్ఘ కాలిక, స్వల్ప కాలిక ప్రణాళికలు రూపొందించాలని L&T ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో సీవీఎస్వో మురళీకృష్ణ, సిఈ శ్రీ సత్య నారాయణ, L&T ప్రతినిధుల నిపుణుల బృందం, ట్రాన్స్ పోర్ట్ మరియు IT జీఎం శేషారెడ్డి, ఏఎస్పీ రామకృష్ణ, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, శ్రీమతి సదా లక్ష్మీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.